# మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం



నిర్మల్ టౌన్ :చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నదని, అభివృద్ధి చేసే పార్టీకి ప్రజలు పట్టం కడుతారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌లోని 1, 23, 36, 37, 38 వార్డులకు సంబంధించి బుధవార్ పేట కాలనీలో, వార్డు నంబర్ 3, 4, 5, 24, 25లకు సంబంధించి బంగల్‌పేట్‌లో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్‌లోని 42 వార్డుల్లో వందల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని అన్నారు. ఇప్పటికే అనేక వార్డుల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. మైనార్టీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ. 5 కోట్లు, క్రిస్టియన్ కమ్యూనిటీలకు రూ.2 కోట్ల నిధుల మంజూరుకు సంబంధించిన జీవోలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పక్కనే ఉన్న మహారాష్ట్ర వాసులు తెలంగాణలో కలపాలని కోరుతున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడి ప్రజలకు ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. కొట్లాడి సాధించుకున్న మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. పని చేసే ప్రభుత్వాలు ఎవరో...ఓట్లు అడిగే పార్టీలు ఎవరో అందరికీ తెలుసని అన్నారు. వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, కౌన్సిలర్లు గండ్రత్ రమణ, బిట్లింగ్ నవీన్, ఎడిపెల్లి నరేందర్, పూదరి రాజేశ్వర్, వేణు, నరేందర్, నాయకులు మేడారం ప్రదీప్, అప్పాల గణేశ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూడండి..**
**మరోసారి ఆశీర్వదించండి**

నిర్మల్ టౌన్, అక్టోబర్ 7 : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుకున్నాయని, అభివృద్ధి చేసే పార్టీకి ప్రజలు అండగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్ కలెక్టరేట్ సమీకృత భవనంలో బీసీ, మైనార్టీబంధు కింద మంజూరైన రూ. లక్ష చెక్కులను 301 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడుత కింద బీసీ, మైనార్టీ బంధు కింద మొత్తం జిల్లాకు రూ.6 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కొక్క నియోజకవర్గానికి రూ. 2 కోట్ల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ఇండ్లు లేని వారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి, కులవృత్తుల వారికి ఆర్థిక సాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామని, బీసీ, మైనార్టీ బంధు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్‌గౌడ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మోహన్‌సింగ్, అధికారులు ఖలిక్, సృజన్ పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం

- బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్
- రాజూరా, ఈస్పూర్, వాంకిడి గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ



నేరడిగొండ: వాంకిడిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న జాదవ్ అనిల్

నేరడిగొండ, అక్టోబర్ 7 : సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని వాంకిడి, రాజురా, ఈస్పూర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ప్రతి సంవత్సరం ఆడబిడ్డలకు చీరలు అందజేస్తుందన్నారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ అమలు చేయడం హర్షించాల్సిన విషయమని అన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్నదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి మూడో సారి విజయాన్ని అందించాలని కోరారు. అదే విధంగా ఆయా గ్రామాల్లోని యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన వాంకిడి గ్రామ యువకుడిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అడిగం రాజు, జాదవ్ రమేశ్, అనూష, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, వాంకిడి, నేరడిగొండ వీడీసీ చైర్మన్ నవీన్, రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు అనిల్ యాదవ్, లచ్చన్న, ప్రతాప్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, సురేందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



ముథోల్ : లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, అక్టోబర్ 7 : అన్ని వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. శనివారం ముథోల్‌లోని క్యాంపు కార్యాలయంలో జీవోనం. 58 ప్రకారం గన్నోరా గ్రామంలోని 54 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఇండ్ల స్థలాల పట్టాలు లేకుండా పలువురు ఇబ్బందులు పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టం కడితే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ లావణ్య-కిష్టయ్య, కోఆప్షన్ సభ్యుడు మగ్దూమ్, ఎంపీటీసీ సరళ-శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గంగారెడ్డి, పెద్దమల్లు, లక్ష్మణ్, రాములు, భీమన్న, పోతన్న, అనిత, తదితరులు పాల్గొన్నారు.

**పేద ప్రజలకు ఊరటనిస్తున్న గృహలక్ష్మి పథకం**

నర్సాపూర్(జీ), అక్టోబర్ 7: గృహలక్ష్మి పథకం గృహిణుల్లో ఆనందం నింపుతుందని సొంతింటి కలను సాకారం చేస్తున్నదని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. నర్సాపూర్(జీ) మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 157 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి అర్హత పత్రాలు అందజేశారు. చాక్‌పల్లి 33, అర్లి(కే) 10, బామ్ని(బీ) 17, బూర్గుపల్లి(జీ) 16, గొల్లమాడ 40, నందన్ 12, తిమ్మాపూర్ 18, తురాటి 11 మంది లబ్ధిదారులు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొంద్ర రేఖ, ఎంపీడీవో వనజ, జడ్పీటీసీ చిన్న రామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు రమేశ్, ఎంపీటీసీ మల్లేశ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఫసి, సుధాకర్, చెన్న మహేశ్ పాల్గొన్నారు.

**బాధితులకు భరోసా సీఎంఆర్ఎఫ్**

భైంసా, అక్టోబర్ 7 : ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. భైంసాకు చెందిన వినాయక్‌కు రూ. లక్ష, డీ. రజినికి రూ. ఒక లక్ష 50 వేలు. బీ నరేందర్‌కు రూ. లక్ష, ఎస్ హరీశ్ రూ. 30వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. శనివారం పట్టణంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీ కృష్ణ, డైరెక్టర్ తోట రాము, ప్రసన్నజిత్ ఆగ్రే పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న
- బేలలోని అభివృద్ధి పనులకు భూమిపూజ



దహిగాంలో నిర్మించిన షెడ్డును ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

బేల, అక్టోబర్ 7 : తొమ్మిదిన్నరేండ్లలోనే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని, వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ పాలనకు మద్దతు పలకాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలను కోరారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సాంగ్వి , మాంగ్రూడ్, దహిగావ్, మణియార్‌పూర్, కాంగార్‌పూర్, గూడ, బెదోడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ముందుగా గ్రామాల్లో ఎమ్మెల్యేకు గ్రామస్తులు భజన సంకీర్తనలు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ తీరని నష్టం చేసిందని, ప్రజలను ఇబ్బందులు పెట్టడంతో పాటు ఆంధ్రప్రాంతంలో కలిసి గోసపెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చే సమయంలో ఢిల్లీ నాయకులు తొమ్మిది జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కరెంట్, నీళ్లు, వనరులు లేవు అని, ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. కానీ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొమ్మిదేండ్ల పాలనలోనే దేశంలోనే నంబర్‌వన్ తెలంగాణను సీఎం కేసీఆర్ మార్చివేశారన్నారు. విద్యుత్, సాగునీరు నిర్మాణాలు, ప్రాజెక్టుల్లో ముందు స్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ సర్కారు అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, బీడీ కార్మికులకు జీవిత భృతి, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీ బంధు లాంటి అనేక పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో రాష్ట్రాన్ని 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను దోచుకోవడం తప్పా చేసిందేమిలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యేగా నున్న గెలిపించాచి మరోసారి ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ఆదిలాబాద్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్‌ఠాక్రే, ఎంపీపీ వనితాఠాక్రే, ఆడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌పవార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, నాయకులు జక్కుల మధుకర్, వట్టిపెల్లి ఇంద్రశేఖర్, మంగేశ్‌ఠాక్రే, దేవన్న, విఠల్ వారాడే, తాన్‌బా ఠాక్రే, తన్వీర్ ఖాన్, సంతోష్ బెదూడ్కర్, విశాల్, వసంత్‌రావ్, కిష్టు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి ఓటు వేస్తారా ..**
**అమ్ముకునే వారికి ఓటేస్తారా**

బేల, అక్టోబర్ 7 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధికి ఓటు వేస్తారా..ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ , బీజేపీ గూలాలు ప్రభుత్వ సంపదను అమ్ముకునే వారికి ఓటు వేస్తారా ఆలోచించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బేల మండలంలోని మాంగ్రూడ్, దహిగాం, మణియార్‌పూర్ గ్రామాల్లో నాయకులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడాసామగ్రి అందజేశారు. అలాగే దహిగాం గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన బాజీరావ్ బాబా కమ్యూనిటీ షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.